అమీర్‌బాబు సమక్షంలో ముస్లింలు భారీ చేరికలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని 43 డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సయ్యద్ యూనిస్ ఆధ్వర్యంలో దరిదాపు 200 కుటుంబాలు ముస్లిం మైనార్టీ యువత మహిళలు శనివారం పెద్ద ఎత్తున కడప అసెంబ్లీ ఇన్చార్జి విఎస్ అమీర్‌బాబు, కడప పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అమీర్ బాబు, లింగారెడ్డి వారిని సాదరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు, లింగారెడ్డి మాట్లాడుతూ ఇక్కడున్న మైనార్టీ మంత్రి అంజద్‌భాష వారి పార్టీ నాయకులు ఎక్కడ చూసినా భూములు కబ్జా చేయడం, మట్టి మాఫియా, ఇసుక మాఫియాను ప్రోత్సహించడం తప్ప వారు కడపకు చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాదు, లక్ష్మిరెడ్డి, సానపరెడ్డి రవిశంకర్ రెడ్డి, కరిముల్లా, జిల్లా నాయకులు నక్కల శివరాం, గంగుటూరి నజీర్, మన్సూర్ అక్బర్, జిరాక్స్ శీను, బద్వేల్ ఝాన్సీ, కళావతి, క్రిస్టియన్ శ్రీనివాసులు, కడప నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండ రెడ్డి, సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, అడ్వకేట్ ఎల్ శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జయ కుమార్, పార్వతి, డివిజన్ ఇంచార్జులు బండి జయ శేఖర్, 47 డివిజన్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, భరత్, సుధాకర్ యాదవ్, రాఘవ కిరణ్, ఆదిల్, ఆరిఫ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది: సమ్మెట శంకరయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఎస్‌విఎస్ఎస్ కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ శంకరయ్య అన్నారు. శనివారం మా నాన్న సమ్మెట వెంకటసుబ్బయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వర్ధంతి సందర్భంగా కొంతమంది పేదవారి ఆకలి తీర్చే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాన్ని కుటుంబంతో పాటు ఇటువంటి అన్నదాన కార్యక్రమాలు చేయడం వల్ల మాకు తృప్తికరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వం కాదు రైతు దగా ప్రభుత్వం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం రోజు జగన్ మోహన్ రెడ్డి జులై 8 వ తేదీన 2019 సంవత్సరంలో రైతు దినోత్సవంగా ప్రకటించడాన్ని అందరూ సంతోషించారు కానీ ఈ రోజు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారి నాన్న ఆశయాలను తుంగలో తొక్కుతున్నారు. ఆరోజు రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం ఉచితంగా కరెంటు, రుణమాఫీ చేశారు. కానీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల మోటార్లకు మీటర్లు బిగించి దగా చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు రైతులకు పెద్దపీట వేస్తూ రైతు రథాలు, ట్రాక్టరు గొర్రు, గుంటిక, విత్తనం గొర్రు, పవర్ స్ప్రేయర్లు, టార్పులిన్ పట్టలు సబ్సిడీపై ఇచ్చేవారు. ఉద్యానశాఖ వారు రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్‌లు సబ్సిడీపై ఇచ్చేవారు. నారా చంద్రబాబు నాయుడు రైతులపై ప్రేమతో అనేక పథకాలు ఇచ్చేవారు. ఈరోజు జగన్ మోహన్ రెడ్డికి రైతులపై ఎటువంటి ప్రేమ లేదు అందువల్ల చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరిచి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరము ఉందని భూపేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు టీడీపీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నెమ్మలదిన్నె వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీపీపీ బస్సును పునరుద్ధరించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రొద్దుటూరు నుండి ఎర్రగుంట్ల, చిలమకూరు మీదుగా ఆర్టీపీపీ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ శనివారం ఏఐటీయూసీ అనుబంధ ఆర్టీపీపీ కార్మిక సంఘం ప్రాంతీయ కార్యదర్శి వి.సాంబశివారెడ్డి ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డికి ఓ వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో రద్దయిన బస్సును పునరుద్ధరించకపోవడంతో కార్మికులు అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి బస్సును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు సాంబశివారెడ్డి తెలిపారు.

ప్రభుత్వ వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: ఆర్ఎస్ వైఎఫ్

విశాలాంధ్ర - మైదుకూరు : జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్ వైఎఫ్) జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు మైదుకూరు పట్టణంలోని స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం-1 అదేవిధంగా సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో మెస్ చార్జీలను పెంచకుండా ఇప్పటికీ ఇవ్వాల్సిన మెస్ బిల్లులను నెలల తరబడి విడుదల చెయ్యకుండా పెండింగ్ లో పెట్టడం బాధాకరం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రభుత్వ వసతిగృహవిద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామని ప్రకటించి నేడు అందికారంలోకి వచ్చాక వారి సమస్యలను పట్టించుకోకపోవటం దారుణమన్నారు. మార్కెట్ లో విపరీతంగా ధరలు పెరిగాయని పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని మెస్,కాస్మోటిక్స్ చార్జీలను తక్షణమే పెంచాలన్నారు.పెండింగ్ లో ఉన్న మెస్,కాస్మోటిక్స్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలన్నారు.ఖాళీగా ఉన్న వార్డెన్,కమాటీ,కుక్, అటెండర్ లాంటి పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలకు గవర్నమెంట్ బిల్డింగ్స్ నిర్మించాలన్నారు.ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు ప్రత్యేక మెడికల్ హెల్త్ చెకప్ లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ వైఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

మండెంబారి పల్లెలో భగ్గుమన్న పాత కక్షలు

దాడుల్లో ఇరు వర్గాలకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: కురబలకోట మండలం తిట్టు పంచాయతీలోని మండే వారి పల్లెలో శనివారం పాత కక్షలు బగ్గుమన్నాయి.. అడవి పందిని చంపిన విషయం ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారన్న కోపంతో ప్రత్యర్థులు మండెంపారేపల్లి కి చెందిన రైతు బొగ్గ రెడ్డప్ప(55) శివ 40 పై అదే ఊరికి చెందిన ఎరుకల రామన్న మల్లికార్జున నారాయణమ్మలు దారి అడ్డగించి కర్రలు, ఇనుపరాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బొగ్గ రెడ్డెప్ప, శివ ల ఎదురు దాడిలో ఎరుకల రామప్ప, మల్లికార్జున, నారాయణమ్మలు కూడా గాయపడ్డారు. గాయపడ్డ ఇరువర్గాలను కుటుంబ సభ్యులు చికితుల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న ముదివేడు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు సమస్య అడిగితే అనుచరులతో దాడి

జనసేన - గంగారపు రామదాస్ చౌదరి

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రశ్నించే వారిపై దాడులు చేయడం, సెల్ ఫోన్లు లాక్కోవడం, అవమానకరంగా మాట్లాడటం ఎమ్మెల్యే నవాబ్ బాషా కు నిత్యకృత్యంగా మారిందని జనసేన పార్టీ నాయకులు గంగారపు రామదాస్ చౌదరి విమర్శించారు. శనివారం ఉమ్మడి చిత్తరూ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం జిల్లా కార్యదర్శి సనాఉల్లా రామసముద్రం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మదనపల్లె మండల అధ్యక్షుడు గ్రానైట్ బాబు గౌతం వినోద్ జనసేన కార్యకర్తలు అందరూ కలిసి రామసముద్రం మండలం కాపల్లె పంచాయితీ బాపనవారిపల్లి గ్రామస్థులతో సమావేశ మైయ్యారు. ఎమ్మెల్యే నవాజ్ బాషా నవాజ్ భాషా అనుచరుల దాడిలో గాయపడిన వారిని పరామర్శించి దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా దాడికి దారి తీసిన పరిస్థితులపై గ్రామస్థులతో అరాతీశారు. తామ గ్రామానికి రావాలని కోరిన సమయంలో పలువురు ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారని మహిళలకు కూడా గాయాలయ్యాయని వాపోయారు. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ దశాబ్దాలుగా బాపనవారిపల్లి గ్రామస్తులు ఎదుర్కొన్నా సమస్యను ఎమ్మెల్యే నవాజ్ బాషా దృష్టికి తీసుకుని వెళ్లాలని ప్రయత్నం చేసిన గ్రామస్థులపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడం దురదృష్టకరం అన్నారు. ఎమ్మెల్యే నవాజ్ బాషా గతంలో కూడా ఇలాగే వ్యవహరించి దాడులు చేసిన సంఘటనలు వున్నాయన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామి మేరకు నెల రోజులలో రోడ్డు సౌకర్యం పూర్తి చేయకపోతే తన సొంత నిధులతో తత్ఫలితంగా రోడ్డు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు.

ప్రజా సంక్షేమం వైఎస్సార్‌తోనే సాధ్యం: షర్మిల

విశాలాంధ్ర-వేంపల్లె:దివంగతనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల పునరుద్ఘాటించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో వైఎస్సార్ ఘాట్ వద్ద శనివారం ఆమె నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షర్మిల విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రైతు రుణమాఫీ, ఫీజు రీఎంబర్స్‌మెంటు, ఆరోగ్యశ్రీ వంటి ప్రజాహిత కార్యక్రమాలనను అమలు చేసి అందరి హృదయాలల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఐదేళ్లలో సుమారు 46లక్షల మంది పేదలకు ఇళ్లు నిర్మించిన విషయాన్ని షర్మిల గుర్తుచేశారు. ఇక మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రకమన్నారు. వైఎస్సార్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుసుకుంటున్నానని తెలిపారు. ఆమె వెంట తల్లి విజయమ్మ తదితరులు వున్నారు.

తీగల వంతెనకే ఆమోదం తెలుపడం దురదృష్టకరం

విశాలాంధ్ర-పులివెందుల: తెలంగాణ రాష్ట్రం కల్వకుర్తి అలాగే ఏపీలోని నంద్యాల మధ్య జాతీయ రహదారిపై నిర్మించనున్న తీగల వంతెన వరకే కేంద్రం ఆమోదం తెలపడం దుర్ధష్టకరమని సామాజిక విశ్లేషకులు సదా ఓబురెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలోని సోమశిల ఏపీలోని సిద్దేశ్వరం మధ్య కృష్ణా నదిపై తీగల వంతెనతో పాటు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పోరాటం చేస్తున్నారన్నారు. అక్కడ వంతెనతో పాటు చిన్నపాటి బ్రిడ్జి ఏర్పాటు చేయడం వల్ల సుమారు 40టీఎంసీల నీటిని నిల్వ ఉంచుకునే అవకాశం ఉందన్నారు. అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. ఈ నీటి ద్వారా రాయలసీమ ప్రజలకు సాగు,తాగునీటి వసతి లభిస్తుందన్నారు. తీగల వంతెనతో పాటు బ్రిడ్జి కూడా చేపట్టాలని సంతకాల ఉద్యమం కూడా నిర్వహించామన్నారు. ఈ సంతకాల పత్రాలను కేంద్రానికి అందజేశామ న్నారు. దీంతో ఆశించిన ఫలితం ఉంటుందని సీమ ప్రజలు ఆశించారన్నారు. కానీ తీగల వంతెన వరకు కేంద్రం ఆమోదం తెలపడం సీమ ప్రజలను ఆవేదనకు గురిచేసిందన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి జగన్‌తో పాటు అధికారపార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు, మంత్రులు స్పందించాల్సి ఉందన్నారు. ఇప్పటికీ ఎగువ ప్రాంతాల మీద సీమ ప్రజలు నీటి కోసం ఎదురు చూడాల్సిన గత్యంతరం ఎప్పుడు తప్పుతుందోనని ఎదురు చూస్తున్నారన్నారు జూలై మాసం రెండోవారం గడుస్తున్నా ఇప్పటికి పదును వర్షంలేదన్నారు. దీని వల్ల తాగు,సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి తీగల వంతెనతో పాటు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సీమ ప్రజల తరుపున కోరుతున్నట్లు ఆయన వెల్లడిం చారు. అలాగే రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడి తే ఆశించిన ఫలితం దక్కవచ్చని, ఆ దిశగా ప్రయత్నాలు సాగించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

రైతుల అభివృద్దే ఉద్యాన విశ్వవిద్యాలయం లక్ష్యం :చైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: వ్యవసాయ రైతుల అభివృద్దే ఉద్యాన కళాశాల విశ్వవిద్యాలయం లక్ష్యం అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు పేర్కొన్నారు. వైయస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా శనివారం అనంతరాజుపేట వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం మన గ్రామం మన విశ్వవిద్యాలయం దత్తత తీసుకున్న కేఆర్ కండ్రిక సర్పంచ్ విష్ణుతేజరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. వారి సూచనలు సలహాలు పాటించక పాత పద్ధతులను అవలంబించి ఉద్యాన రైతులు నష్టపోతున్నారన్నారు. తప్పనిసరిగా శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటించాలన్నారు.వ్యవసాయ రైతులు అందరూ యూనిటీగా ఉన్నప్పుడే గిట్టుబాటు ధరలు లభిస్తాయన్నారు. రైతులలో యూనిటీ లేకనే తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వరుసగా నాలుగో ఏడాది డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా అందించడం జరిగిందన్నారు. రిజిస్టార్ బి శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు. కొత్తరకం పంటలు అంజీర, డ్రాగన్ ఫ్రూట్స్ సాగు చేసి లాభాలు పొందవచ్చున్నారు.రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను ఎక్కువగా ఉపయోగించాలన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం వలన భూమికి బలమైన శక్తి లభిస్తుందన్నారు. మామిడి, అరటి, బొప్పాయి, పసుపు పంటల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణుతేజరెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ విశ్వేశ్వరరాజు, డాక్టర్ సిహెచ్ రూత్, కె స్వరాజ్యలక్ష్మి, నిచ్చల, విహెచ్‌ఏ రాజేష్, ఉద్యాన కళాశాల విద్యార్థులు సంధ్య, సుస్మిత, ఆయేషా, రిషిత, అమృత్, ముఖేష్, సుదీర్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా గోకుల్ సర్కిల్ రోడ్డు విస్తరణ పనులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని గోకుల్ సర్కిల్ వద్ద నుండి అన్నమయ్య సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎసిపి నాగేంద్ర తెలిపారు. జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ ఆదేశాల మేరకు ఈ రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో పోయే బిల్డింగ్ ఓనర్లతో మాట్లాడి వారిని ఒప్పించి ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి ఈ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం కావడంతో ప్రజలు కొంతవరకు ట్రాఫిక్ ఉపశమనం ఉంటుందని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కడప నగర్ ప్రజలకు నిత్యం ట్రాఫిక్ అంతరాయం వలన ఇబ్బంది పడుతున్న ప్రజలకు, ఇటు బిల్డింగుల యజమానులకు ఏసిపి నాగేంద్ర మమేకమై రోడ్డు విస్తరణ పనులతో సమస్య తగ్గుతుందని తెలిపారు. కడప నగర సుందరీకరణలో భాగంగా ఇప్పటికే అంబేద్కర్ సర్కిల్ నుండి వైస్ జంక్షన్ వరకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కృష్ణ సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు దాదాపుగా రోడ్డు విస్తరణ పూర్తయిందన్నారు. నగరంలో ఈ రోడ్లు విస్తరణ పూర్తయితే నగరం మరింత సుందరీకరణగా కనబడుతుందని తెలిపారు.

కాంగ్రెస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు యల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరాధించే నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగింది ఒక వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అన్నారు. రాజశేఖర్ రెడ్డి చివరి కోరిక రాహుల్‌గాంధి ప్రధానిని చేయడమే అని అన్నారు. రాజశేఖర్ రెడ్డికి నిజమైన వారసులు కాంగ్రెస్ వాదులే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ ఖలందర్, ఖాదర్‌వల్లి, గాజులమౌలాలి, ఆచారి, దేవరాజు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

నగరంలో ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మేయర్ సురేష్ బాబు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సందర్భంగా కడప నగరంలోని వైఎస్సార్‌సీపీ వైఎస్ఆర్ జిల్లా కార్యాలయం నందు వైఎస్సార్‌సీపీ నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి స్టూడెంట్ విభాగ జిల్లా అధ్యక్షుడు సాయి దత్త ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. మహిళా నాయకురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కడప నగరంలోని శంకరాపురం (నమస్తే బోర్డ్) వద్ద డివిజన్ ఇంఛార్జి బాలకృష్ణ రెడ్డి, రాణా ప్రతాప్,శంకరాపురం సిందుల ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలభిషేకం చేసి అనంతరం కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, సోషల్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, ఒకటవ డివిజన్ కార్పొరేటర్ చెన్నయ్య, రెండవ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, వీరారెడ్డి, షఫీ, సమ్మెట బసవరాజ్, వినోద్, బండి ప్రసాద్ కుమార్, మోతుకూరు సుబ్బరాయుడు, మాస్టర్ అహ్మద్, మహిళ నాయకురాలు, పెద్దఎత్తున వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్సార్ కలల సాకారం రిమ్స్

విశాలాంధ్ర-కడప : ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏరియల్ సర్వే నిర్వహించి కడప నగర శివారులో ప్రస్తుతం రిమ్స్ నెలకొల్పిన ప్రాంతాన్ని సూచిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలను వెంటనే నిర్మింపచేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అనుకున్నదే తడవుగా ఏడాదికే రిమ్స్ నిర్మాణం రూపకల్పన దాల్చింది. కడప రిమ్స్‌లో కళాశాల ఆవరణంలో మొక్కలు నాటిన డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి కడప రిమ్స్ వైద్య కళాశాలలో ఆయన పర్యటించారు. రిమ్స్ అధికారులతో, వైద్య విద్యార్థులతో మాట్లాడారు.. ప్రభుత్వ దంత వైద్య కళాశాల ముందు ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో విద్యార్థులతో, అధ్యాపకులతో మమేకమై మాట్లాడారు. రిమ్స్ ఆవరణంలోని మానసిక వైద్యశాల మరియు క్యాన్సర్ వైద్యశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. జోత్స్న, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, సీఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఆర్ఎంఓలు, రిమ్స్ ఏ1 శానిటేషన్ మరియు ఎక్స్‌పర్ట్ సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ బాలనారాయన రెడ్డి, హెచ్ఓడి డాక్టర్ సామ బాలసుబ్రమణ్యం, మానసిక విభాగం సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్రాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రమాదంలో వికలాంగురైన వారికి ద్విచక్ర వాహణాలను తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అందించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ద్విచక్ర వాహణాలు అందించిన అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ గడప, గడప కార్యక్రమంలో భాగంగా వారి పరిస్థితి చూసి స్వతహాగా తిరిగి వ్యాపారం చేసుకుంటామని ద్విచక్ర వాహణాలు కొని ఇవ్వాలని అడుగగా 4ద్విచక్ర వాహణాలు కొనుగోలు చేసి ఇస్తున్నామని తెలిపారు. నంగనూరుపల్లెకు చెందిన అంజాద్, సౌరెడ్డిపల్లెకు చెందిన ఎస్.పవన్‌కుమార్ , 15వ వార్డు బాలాజినగర్‌కు చెందిన గంగరాజు, ఎస్.సుబ్బారెడ్డిలకు వాహణాలను అందించినట్లు ఆయన తెలిపారు.

మా పార్టీ వారు కాదు : వైస్‌చైర్మెన్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండూవా వేసుకున్నవారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు కాదని వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంగారురెడ్డి మాట్లాడుతూ టీడీపీ కండూవాలు కప్పుకొని, జిల్లాలో వైసీపీకి ఝలక్ అంటూ ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ కండువా వేసుకున్నవారు ఏరోజు వైకాపా జెండా పట్టుకోలేదని, పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యే విజయానికి ఏనాడు కృషి చేయలేదన్నారు. అలా ఎరవైనా వైసీపీకి పనిచేసినట్లు రుజువు చేస్తే తాను రాజీనామా చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఇర్ఫాన్, జీలాని, కమాల్‌బాష, పాలగిరి ఖాజా, హిదాయత్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన యువకుడు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల గ్రామానికి చెందిన షేక్ రేష్మ అను గర్భిణీ పోరుమామిళ్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు చేరగా ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్ వైద్య సిబ్బంది, బి నెగిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం ప్రయత్నం చేయగా చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించి పోరుమామిళ్ల మండలం కాపువీధికి చెందిన మోపూరి గోపాల కృష్ణచే బి నెగిటివ్ రక్త దానం చేయించారు.

వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన ముద్దనూరులో శనివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశోధన కేంద్రం ద్వారా వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూరుతుందని గుర్తుచేశారు. రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి పురస్కరించుకుని కడప నగరంలోని 33వ డివిజన్ ఆఫీసులో వైయస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 33వ డివిజన్ ఇంచార్జ్ గౌస్ బాషా చాక్లెట్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో సంక్షేమం పంట పండిందని రాయలసీమకు నీళ్లు తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ ఇంచార్జ్ ఆలీ అక్బర్ 35వ డివిజన్ కార్పొరేటర్ షంషీర్, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తాఫ్, ఉమా మహేశ్వరి, సైఫుద్దీన్, బన్నీ ఖాన్, మహబూబ్ భాష, గులాం గౌస్, హుస్సేన్ పీరా, హరి, జహీర్, సమీర్, ఆర్ పి మనీ నివేదిత తదితరులు పాల్గొన్నారు.

ఇర్కాన్ సర్కిల్లో ఘోర రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి

విశాలాంధ్ర-చెన్నూరు : మండల పరిధిలోని అలంకాన్‌పల్లి ఇర్కాన్ సర్కిల్లో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీవో శివప్రసాద్(53) హెూంగార్డు కేశవులు (43)లు మృతి చెందారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శనివారం తెల్లవారుజామున విధి నిర్వహణలో భాగంగా మూడు గంటలకు బ్రేక్ ఇన్‌స్పెక్టర్, హెూంగార్డుతో కలిసి విధుల్లో భాగంగా సర్కిల్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో చెన్నూరు వైపు నుండి వస్తున్న లారీ, కమలాపురం నుండి వస్తున్న ఐచర్ బండిని ఢీకొట్టింది. ఐచర్ బండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వైపు, లారీ ఆర్టీవో ఉన్న వెహికల్ వైపు దూసుకెళ్లింది. దూసుకెళ్లిన లారీ ఆర్టీవో వెహికల్‌ను ఢీకొనడంతో అక్కడ ఉన్న ఆర్టీవో, హెూంగార్డులు అక్కడికక్కడే మృతి చెందారు. దాదాపు నాలుగు గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రేపు వేంపల్లె ఐటిఐలో జాబ్‌మేళా

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక కందుల ఓబులరెడ్డి చారిటీస్ ఐటిఐలో సోమవారం జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రసాదరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఐటిఐ, డిప్లొమా చదివిన విద్యార్థులు బ్రాంచి ట్రేడ్ అయినా జాబ్‌మేళాకు అర్హులన్నారు. ఉయం 10గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెన్నైలోని పెద్ద కంపెనలు పెనాసోనిక్, ఇండియా జపాన్ లైటింగ్, సూర్ ఆటోపోర్ట్ వంటి వాటిలో పనిచేయడానికి నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తారన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాల్సి ఉందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15వేలు వేతనం ఉంటుందన్నారు. ఉచిత రవాణా, భోజన వసతులు కల్పిస్తారన్నారు. మరిన్ని అవసరాలకు తనను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

వైఎస్సార్ కాంగ్రెస్ వాది - జగన్ రైతు వ్యతిరేకి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: దివంగతనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిసలైన కాంగ్రెస్ వాది అని ఆయన తనయుడు ప్రస్తుత సీఎం జగన్ రైతు వ్యతిరేకి అని ఎద్దేవా చేశారు. వేంపల్లెలో శనివారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోహార్ వైఎస్సార్ అంటూ ఆ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ తరుపున ఆరు సార్లు ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ఎంపీగా విజయం సాధించారన్నారు. రెండుసార్లు పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారన్నారు. ఒకసారి సీఎల్పీ నేతగా కూడా పనిచేశారన్నారు. అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిల మంత్రివర్గంలో రాజశేఖర్‌రెడ్డి మంత్రిగా సేవలందించారన్నారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకం మరిన్ని పథకాలను జగన్ ప్రభుత్వం మంగళం పాడిందన్నారు. వైఎస్ హయాంలో సాగునీటిరంగానికి పెద్దపీట వేశారన్నారు. జగన్ మాత్రం వాటి గురించి ఈ నాలుగేళ్ల పాలనలో ఊసెత్తలేదన్నారు. అందుకే జగన్ రైతు ద్రోహి, వ్యతిరేకి అనాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, బద్రి, బాలం సుబ్బరాయుడు, రాఘవయ్య, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక రోటరీపురంలో నివాసముం టున్న లావణ్య అను దివ్యాంగురాలికి శనివారం వీల్‌చైర్ వితరణ అందించారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని పులివెందుల మండలం అచ్చవెల్లికి చెందిన రామిరెడ్డి గంగిరెడ్డి స్మారకార్థం ఆయన కుమారులు ప్రసాద్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డిలు వితరణ అందించారు. వితరణ అందజేసిన దాతలను వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో యుసిఐఎల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బొగ్గుల సుగుణాధరెడ్డి, టింబర్‌డిపో మల్లికార్జునరెడ్డి, సైదాపరం భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, వైభవ్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

దేవుని కడప చెరువు ప్రగతి కాగితాలకే పరిమితమా:సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : పాత కడప చెరువు అభివృద్ధి కడపకే తలమానికమంటూ 2019 డిసెంబర్ 23న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసి నాలుగేళ్లు అయినా ఒక్క అడుగు కూడా పనులు మొదలు కాకపోవడం దారుణమని సిపిఐ నగర కార్యదర్శి యస్. వెంకట శివ అన్నారు. దేవుని కడప చెరువు ట్యాంక్ బండ్ తరహా నిర్మాణానికి 55 కోట్ల రూపాయలు నిధుల పనులకు రిమ్స్ వద్ద సిఎం శంకుస్థాపన చేయగా, నగరంలోని నలుగురు నేతలు అంజద్‌భాష, సురేష్‌బాబు, రవీంద్రనాథ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డిలు చెరువు కట్టపై అట్టహాసంగా భూమి పూజ చేసినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం సిగ్గుచేటన్నారు. దేవుని కడప చెరువు శిలాఫలకంతో పాటే ఆవిష్కరించిన రాజీవ్ మార్గ్ పనులు సైతం ప్రారంభమై సాగుతూ ఆగుతూ సీఎంచే ప్రారంభోత్సవంకు సిద్ధమైన నేపథ్యంలో దేవుని కడప చెరువు అభివృద్ధి ఇదిగో అదిగో అంటూ కాగితాల్లో, సెల్ ఫోన్లు, బుల్లితెరల్లో గ్రాఫిక్స్ డిజైన్లు చూపిస్తూ నేతలు నగర ప్రజలను నమ్మిస్తూ దగా చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ఏడాది కడప నగర అభివృద్ధి పనులకు మోక్షం వచ్చే పద్ధతుల్లో రాష్ట్ర వాటా నిధుల విడుదలకై ముఖ్యమంత్రిపై నగర నేతలు ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేవాలన్నారు. లేకపోతే పాలకులు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు.

అట్లూరు మండల ఏపీ ఎస్టిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అట్లూరు మండలం ఏపీ ఎస్టిఎఫ్ మండల అధ్యక్షుడిగా గొడుగు దిలీప్ చక్రవర్తి, మండల ప్రధాన కార్యదర్శిగా పగడాల ఓబులేసు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపీ ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు ప్రకటించారు. ఎన్నికల పరిశీలకుడుగా ఆలమూరి ప్రసాద్ వ్యవహరించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ బదిలీలలో రిపోర్ట్స్ మెంట్ పోస్టులులో వెళ్లిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమ కోసం తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైయస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన సర్పంచ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ వైఎస్సార్ స్మృతి వనం వద్ద దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ ఎంపిటిసి కల్వకురి రమణ యోగ ధ్యానంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సుభిక్షమైన పాలన అందించినటువంటి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని వారిని చరిత్ర ఎప్పటికీ మర్చిపోదని వారు మన మధ్యలో లేకపోవడం బాధాకరం వారిని గుర్తు చేసుకుంటూ జగన్మోహన్ రెడ్డి వెంట ప్రతి ఒక్కరూ నడుస్తూ జగనన్న నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ పీరా, చాపాటి నారాయణరెడ్డి, నాగేంద్రారెడ్డి, బోరు రామసుబ్బారెడ్డి, తులసి సురేష్, బాలుడు, భాష, ఖాజా, మురళి, రమణారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జయంతిని రైతు దినోత్సవంగా ప్రభుత్వం జరుపుతుంది
జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కడప : దివంగనేత డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రైతు దినోత్సవం గా జరుపుకుంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉండే ప్రభుత్వం రైతులకు ఖరీఫ్ 2022 సంవత్సరము వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా విడుదల చేయడమైనది. ఈ పరిహారాన్ని ముఖ్యమంత్రి కళ్యాణ్ దుర్గం నుండి నేరుగా రైతులకు ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ పంటలకు దిగుబడి ఆధారంగా కంది, పత్తి, ఉల్లి మరియు వరి పంటలకు 139.17 కోట్ల రూపాయలు మరియు వాతావరణ ఆధారం క్రింద చీని మరియు వేరుశనగ పంటలకు 65.62 కోట్ల రూపాయలు మంజూరు అయినదని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మరియు వ్యవసాయ అధికారులు,వ్యవసాయ అధికారి ఎస్సీ. సురేష్ కుమార్ రెడ్డి మరియు రైతులు, పాల్గొన్నారు.

సీఎం బందోబస్తుపై ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-కడప : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కడప నగర పర్యటన నేపథ్యంలో ఆర్ట్స్ కళాశాల హెలిప్యాడ్ నుండి రాజీవ్ పార్క్ వరకూ కాన్వాయి ట్రయల్ రన్ నిర్వహించారు. కాన్వాయి మార్గంలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. భద్రతను కట్టుదిట్టం చేయాలని అప్రమత్తం గా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

రమాదేవికి వేలూరు పరామర్శ

విశాలాంధ్ర-పులివెందుల: కాంగ్రెస్‌పార్టీ పులివెందుల రూరల్ అధ్యక్షుడు కె తిరుపాల్‌రెడ్డి సతీమణి రమాదేవిని శనివారం ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఇటీవల రమావేవి స్కూటర్ ప్రమాదంలో గాయపడింది. వైద్య చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడటంతో ఆమె ఇంటి వద్ద విశ్రాంతి తీసకుంటోంది. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాసరెడ్డి పట్టణంలోని రమాదేవికి ఇంటి వెళ్లి పరామర్శించడంతో పాటు ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని ఆమె భర్త తిరుపాల్‌రెడ్డికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు శ్రీకాంత్, మహేంద్ర తదితరులు ఉన్నారు.

ఘనంగా వైయస్సార్ జయంతి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : వైయస్సార్ జయంతి సందర్భంగా జమ్మలమడుగు మండలంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా జమ్మలమడుగు మండలంలోని దేవగుడి గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం వైఎస్సార్సీపీ నాయకులతో మరియు కార్యకర్తల తో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి. అనంతరం సాయిరాం థియేటర్, మార్కెట్ ,మున్సిపల్ ఆఫీస్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు ఎంతో మందికి ఉపయోగపడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువజన కార్యదర్శి మలికిరెడ్డి హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరెడ్డి, మునిసిపల్ ఛైర్పర్సన్ వేల్పుల శివమ్మ, రెండవ వైస్ చైర్మన్ సింగరయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, ఏపీహెచ్‌డీసీ చైర్పర్సన్ బడిగించాల విజయలక్ష్మి, నాయకులు కార్యకర్తలు, వైఎస్సార్సీపీ అభిమానులు, ఎంపిటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-అట్లూరు : మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా అట్లూరు క్రాస్‌రోడ్డు వైఎస్ఆర్ విగ్రహానికి మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నివాళులర్పించిన వారిలో మండల నాయకులు సహకార సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అందూరి రామకృష్ణారెడ్డి, మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, కువైట్ ఎన్ఆర్ఐ దున్నూతల రాజగోపాల్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, బోవిళ్ల పిచ్చిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, సిద్దవటం పెంచల్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, రమణయ్య, ఎస్సీసెల్ అధ్యక్షులు అట్లూరు సుబ్బరాయుడు (చెంచులక్ష్మీ), ఈరి గోపాల్, ఎల్లారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పొత్తపి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు వద్దిరాలకు రైతు సంఘం నేతల రాక

విశాలాంధ్ర -మైలవరం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో మండలంలోని వద్దిరాల గ్రామంలోని రైతులు కంబాల జయరాముడు, చిన్న రాజుల కు చెందిన నిమ్మ తోటను పంట దిగుబడి సరిగా రాలేదని చెట్లు తొలగించడంతో పరిశీలనకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులు చిలుం గారి పెద్ద పుల్లయ్య సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మిడుతూరు ప్రసాద్ కౌలు రైతుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు రామ్మూర్తి జగన్నాథ్ తదితరులు ఆదివారం ఉదయం 11 గంటలకు నిమ్మ తోటలను పరిశీలించి రైతులతో మాట్లాడం జరుగుతుందని ప్రసాద్ విలేకరులకు తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి: సీఐటీయు

విశాలాంధ్ర-కడప : కాంట్రాక్ట్ ఉద్యోగుల తరహాలోనే (ఆప్కాస్) ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని 6వ రోజు కడప జిజిహెచ్ ఓపి బ్లాక్ నందు చెవిలో పువ్వులు పెట్టుకుని గంటసేపు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ గారు హాజరైనారు వారు మాట్లాడుతూ అవుట్సోర్సింగ్ లో థర్డ్ పార్టీ ఉన్నందున దోపిడీ జరుగుతా ఉంది అదే ఆప్కాస్ చేస్తే నేరుగా ప్రభుత్వమే చూసుకుంటుంది కాబట్టి కార్మికులకు మేలు జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆప్కాస్ కార్మికులందరికీ చెవులలో పూలు పెట్టారని వారు విమర్శించారు. వీటికి నిదర్శనం ఆప్కాస్ కార్మికులకు ఇప్పుడు జరుగుతున్న అన్యాయం స్పష్టంగా కనబడుతుందన్నారు. ఆప్కాస్ ఉద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగులకు ఎడ్యుకేషన్ లో ఏమాత్రం తేడాల్లేవు వారు పని చేసే విధానంలో కూడా తేడాల్లేవు.కానీ వారికి ఇచ్చే వేతనాల్లో తేడాలు ఉన్నాయి. అలాగే ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 .2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారిని అందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పడం జరిగింది. ఇది సంతోషించాల్సిన విషయం ఆ పద్ధతిలోనే అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్మినెంట్ అయ్యేంతవరకు ఆప్కాస్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని ఆప్కాస్ కార్మికులకు అమలు చేయాలని, ఆప్కాస్ లో పనిచేస్తున్న తల్లిదండ్రులకు వృద్ధాప్య వికలాంగుల పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది వాటిని వెంటనే పునరుద్ధించాలని, అలాగే ఎవరైతే ఆప్కాస్‌లో పనిచేస్తూ వికలాంగులుగా ఉన్నారో వారి పింఛన్లు కూడా రద్దు చేయడం జరిగింది వాటిని కూడా కొనసాగించాలన్నారు. అమ్మ ఒడికి సంబంధించి ఆప్కాస్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే ఎక్కువ వేతనం తీసుకుంటున్నారు. అయినా కూడా కాంట్రాక్టు ఉద్యోగుల పిల్లలకు మాత్రం అమ్మ ఒడి పడినది ఆప్కాస్ ఉద్యోగుల పిల్లలకు మాత్రం అమ్మ ఒడి పడలేదు ఆన్ లైన్లో మాత్రం మీరు ప్రభుత్వ ఉద్యోగులని సాకు చూపిస్తూ అమ్మ ఒడి పడడం లేదన్నారు అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ఉద్యోగులపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి వెంకటసుబ్బయ్య, పీవీ సుదర్శన్, కోశాధికారి ఎల్వి రమణారెడ్డి ఉపాధ్యక్షులు ఎల్ భాస్కర్, బి బాలాజీ రావు ,ఏసన్న, రామకృష్ణ, చెన్నయ్య కార్యదర్శులు కొండయ్య, సురేష్, రాజారత్నం, కమిటీ సభ్యులు, జయరాం, సుబ్బారావు, ఏ లక్ష్మయ్య ,బాదుల్లా, పి పవన్ ,మరియమ్మ, జయసుధ ,రిమ్స్ కార్మికులు పాల్గొన్నారు.

సంతకాల ఉద్యమం పూర్తి

విశాలాంధ్ర-వేంపల్లె: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలంటూ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమం శనివారం పూర్తి చేసుకున్నట్లు అఖిలపక్షం నేతలు వెల్లడించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నేతలు పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, ఆమ్‌ఆద్మీపార్టీ నాయకుడు రహంతుల్లా, టీడీపీ నాయకుడు గోటూరు నాగభూషనంలు కలిసి విద్యుత్ అధికారులకు పూర్తిచేసి సంతకాల పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల పేరిట విద్యుత్ చార్జీలు వసూలు చేయడాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై వారు తీవ్రస్థాయిలో గళంవిప్పారు. వైసీపీ ప్రభుత్వం కూల్చివేతతో పాలన ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూల్చివేతలు, కోతలు, వడ్డింపులు, వాయింపులు చేపడుతూ ప్రజా వ్యతిరేకతకు గురవుతోందన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని వాగ్దానం చేసి తీరా అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్ల పాలనలో సుమారు 7సార్లు విద్యుత్ చార్జీలను పెంచి పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేయడం దారుణమన్నారు. ఈ సంస్కరణలకు బీజేపీ పాలిత రాష్ట్రాలు వ్యతిరేకించాయన్నారు. కానీ జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి అంగీకరించడం దారుణమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడే ప్రభుత్వాలు ఎప్పుడు బాగుపడవన్నారు. స్మార్ట్‌మీటర్లు బిగించడంలో జగన్‌రెడ్డికి వ్యక్తిగత ప్రయోజనం

ఘనంగా వైఎస్సార్ జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గంలోని దాదాపు 7 మండలాలల్లో దివంగతనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన సేవలను వక్తలు కొనియాడారు.

మార్కెట్‌యార్డు ఆవరణలో..

స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జయంతి, రైతు దినోత్సవ వేడుకలు చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వరయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని ఒక్కో మండలం నుంచి ఇరువురు చొప్పున ఎంపిక చేసిన రైతులను వైసీపీ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం రైతులకు నూతన సంప్రదాయ వస్త్రాలను బహుకరించారు. కార్యక్రమంలో నల్లపురెడ్డిపల్లి మాజీ సర్పంచు మూలి బలరామిరెడ్డి, పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్న పల్లె కిశోర్, దేని, సిద్దయ్య, చంద్రమైళి, కోడి రమణ, మాజీ కౌన్సిల రు కోళ్ల భాస్కర్, శ్రీరాములు, ఆస్పత్రి సూరి, ఖగేశ్వర్, మారుతిరెడ్డి, రాము, మల్లేశ్వరరెడ్డి, భూపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో..

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలు వైఎస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పులివెందుల పట్టణ, రూరల్ ఆ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, కె తిరుపాల్‌రెడ్డి, మహేంద్ర పాల్గొన్నారు.

దొమ్మర నంద్యాలలో...

మైలవరం మండలం దొమ్మర నంద్యాల బీపీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో శనివారం దివంగనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్, హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి, విద్యార్థులు కలసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు, వార్డెన్ అందరూ కలిసి కిశోర్‌ను సన్మానించారు.

సింహాద్రిపురంలో...

సింహాద్రిపురంలో శనివారం దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వి రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజగోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, కుమార్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ ముల్లా జాఫర్, బషీర్, ఖాదర్‌వలి, నజీర్ మజుబుర్, షబ్బీర్, గౌస్‌పీరా, సర్పంచు రామ్మోహన్, సురేష్‌బాబు, భాస్కర్, గంగాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లె పంచాయతీలోని అమృతనగర్‌లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి రాజారాంరెడ్డిలు పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ దివంతగ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక పథకాలు రూపొందించి అమలు చేశారని గుర్తుచేశారు. తండ్రికి తగ్గ తనయుడుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన చేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా దివంగత నేత వైఎస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మం గారి మఠం: మండల పరిధిలోని లింగాలదిన్నె పల్లె క్రాస్ రోడ్డు వద్ద మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సంధర్భంగా బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి మహానేతకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహానేత విగ్రహానికి పాలాభిషేకం చేపట్టి కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వైకాపా మండల నాయకులు, సచివాలయం కన్వీనర్లు రామగురివిరెడ్డి, కొనుకొండు నరసింహులు, జోగయ్య, నాగార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని సర్వన్నపల్లె గ్రామానికి చెందిన దేవరకొండ నాగబ్రహ్మం(27) శనివారం రాత్రి దువ్వూరు మండలం చింతకుంట సమీపంలో కర్నూలుకు మిత్రులం దరు కలిసి వెళుతుండగా వేగంగా దువ్వూరు నుండి టిప్పర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు దేవరకొండ వెంకట సుబ్బయ్య, సుబ్బమ్మలు కన్నీళ్లు మున్నీరుతో విలవిల్లాడుతూ సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన నాగబ్రహ్మం బీటెక్ చదువుతున్నాడు. పోస్టుమార్టం నిమత్తం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

వైద్యానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు వాలంటీర్ మెర్సీ కుమార్తె వైద్యానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి రూ. 20వేలు ఆర్థిక సాయాన్ని అందచేశారు. మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో వాలంటీర్ మెర్సీ కుమార్తె కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా సకాలంలో ఆసుపత్రికి వెళ్లేందుకు డబ్బులు లేక పోవడంతో రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

వైయస్.రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరాధించే నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షుడు మదురెడ్డి, జిల్లా కార్యదర్శులు ప్రసాద్, ఓబులేసు, బీసీ నాయకుడు శ్రీనివాసులు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,సూర్యుడు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణ రెడ్డి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

మరువలేని మనిషి వైఎస్ఆర్: ఈటె రామచంద్రయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మరువలేని మరుపురాని మనిషి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని 22 డివిజన్ వైయస్సార్ సిపి ఇన్చార్జ్ రామచంద్రయ్య అన్నారు. శనివారం దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 74 జయంతి సందర్భంగా కడప నగరం 22వ డివిజన్ ఇంచార్జ్ ఈటే. రామచంద్రయ్య ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పులమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ కార్యకర్తలు 24వ డివిజన్ కార్పొరేటర్ మీసా ప్రసాద్, బోలా వరాల్ , కిట్టు 22వ డివిజన్ కన్వీనర్ కృష్ణవేణి, 22వ డివిజన్ కన్వీనర్ దానం మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత దివంగత వైఎస్ఆర్: చైర్మన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర రాజకీయాలలో స్ఫూర్తి ప్రదాతగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలిచారని మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి కొనియాడారు. శనివారం వైఎస్ఆర్ 74వ జయంతి స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ పాలనలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేవి సుబ్బారెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, పెన్నారషీద్, మహ్మద్ రఫీ, జక్కు చెన్నకృష్ణారెడ్డి, మోపూరి ప్రశాంత్, దాసరి నారాయణరెడ్డి, డి.గంగాధర్‌రెడ్డి, ఓ.రామలింగారెడ్డి, ఎరికల్‌రెడ్డి, భాస్కర్, వై.శ్రీధర్‌రెడ్డి, డి.వెంకటశివారెడ్డి, కోకోకోలా గౌస్, హరిప్రసాద్‌రెడ్డి, టైలర్ శివ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నూరులో నూతనంగా ప్రారంభించనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండులో సీనియర్ నాయకుడు గణేష్ రెడ్డి, ఆయన కుమారుడు ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల ఎంపీటీసీల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి(చిన్న) రఘురామిరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, మైనార్టీ నాయకులు అన్వర్, అబ్దుల్ రబ్, ఎంపిటిసి నాగిరెడ్డి, సర్పంచ్‌లు చంద్ర యాదవ్, నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ వారిష్, యువ నాయకులు కేశవరెడ్డి, నిత్య పూజయ్య, జిల్లా బీసీ వెల్ఫేర్ సభ్యుడు విజయ్ కుమార్, జగన్నాథం, ఉమామహేశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి, భాస్కర్, చంద్ర, హస్రత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ఎన్నికలలో ఓట్లు దాడి చేసే అడిగారా: నవాజ్ భాషా

విశాలాంధ్ర-రామసముద్రం: ఎన్నికలలో వైకాపా నాయకులు ప్రజలపై దాడి చేసే ఓట్లు అడిగారంటూ మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశ్నించారు శనివారం ఆయన రామసముద్రం మండలంలోని కాపల్లి పంచాయతీ బ్రాహ్మణ వారి పల్లి గ్రామంలో పర్యటించారు జగనన్న సురక్ష లో మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాషను బ్రాహ్మణ వారి పల్లి గ్రామస్తులు రోడ్డు గురించి అడగ్గా ఎమ్మెల్యే అనుచరులు సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి పై దాడి చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రజల హక్కుని చెప్పారు ఎన్నికల సమయంలో ఓటు వేయించుకున్న వారు ఇలాగే ప్రవర్తించారా అంటూ ఘాటుగా విమర్శించారు బ్రాహ్మణ వారి పల్లెలో కనీసం మౌలిక వసతులు లేక ప్రజలు చివరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు గ్రామస్థులతో కలిసి రోడ్డు నిర్మాణానికి జెసిపిని పంపిస్తానని చెప్పారు ఇలాంటి సంఘటనలు పురావతమైతే ప్రజల పక్షాన నిలబడి ఎంతటికైనా పోరాడుతారని హెచ్చరించారు.

రైతు బాంధవుడు వైయస్ రాజశేఖరరెడ్డి :ఎంపిపి

విశాలాంధ్ర-పీలేరు: దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి రైతుబాంధవుడునని పీలేరు ఎంపిపి కంభం సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు పీలేరు వైకాపా మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ ప్రాంగణంలో వై ఎస్ ఆర్ 74వ జయంతి ని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.తొలుత వైస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైసీపీ పార్టీ అభిమానులతో కలిసి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచి పెట్టడం జరిగింది. అనంతరం జరుగుతున్న 100 పడకల ప్రాంతీయ వైద్య శాల నిర్మాణ పనులను ప్రాంతీయ వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, బిల్డింగ్ కాంట్రాక్టర్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి, వైకాపా నాయకులు జి.వి.రాకేష్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా,మార్కెట్ యార్డ్ చేర్మెన్ యల్లయ్య,వైస్ చేర్మెన్ రమేష్ రెడ్డి, రాష్ట్ర వేర్హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ పూజారి నాగరాజమ్మ, వైఎస్ ఎంపిపిలు ఎన్.వి. చలపతి, హరిత వెంకటరమణ (పెద్దోడు), ఎంపిటిసి కంభం నరసింహా రెడ్డి,మహిత ఆనంద్,ఉదయ్,షాకీర్,షబ్బీర్,మునీర్,ఏఎంసీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, వైకాపా నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సేవకు నిర్వచనం వైయస్సార్ జీవితం :చింతల

విశాలాంధ్ర-పీలేరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవితం ప్రజాసేవకు నిర్వచనమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం, చింతపర్తిలలో శనివారం జరిగిన దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ గర్వించదగ్గ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ప్రజా సేవలో ప్రపంచ నాయకులకు ఆయన ఆదర్శనీయుడని కొనియాడారు. రైతులు, పేదల శ్రేయస్సే పరమావధిగా పరిపాలన సాగించిన ఆయన ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని , ఆయన అమరుడై దశాబ్దన్నర కాలం కావస్తున్నా ఇప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి నిర్మల , సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, వైస్ ఎంపీపీలు కిరణ్ కుమార్, డాక్టర్ వెంకటరమణ, మండల సచివాలయ కమిటీల కన్వీనర్ రాయుడు, కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా,మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఫారూఖ్, నాయకులు శ్రీధర్ రాయల్, లక్ష్మీనారాయణ రెడ్డి , మదన్మోహన్ రెడ్డి, కువైట్ ఇబ్రహీం, చికెన్ మస్తాన్, సైఫుల్లా, ఖాద్రి, రఘు, రవి, రమేష్, సురేష్ కుమార్ రెడ్డి, శివారెడ్డి,చంగల్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వాడ వాడలా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు వలసపల్లి గ్రామంలో శనివారం వైసిపి యువ నాయకులు జి నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి హాజరయ్యారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని అంతరం ఎమ్మెల్యే నవాజ్ భాష ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ జిల్లా ప్రభుత్వఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మునీజా కిరణ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు శారదా రెడ్డి, సర్పంచులు బొమ్మనచెరువు కరుణాకర్ రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలలో చేర్పించాలి: ఆర్డీవో

విశాలాంధ్ర-రామాపురం : బడికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్న సున్న వయసు నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలని అన్నమయ్య జిల్లా ఆర్డిఓ రంగస్వామి వాలంటరీలకు సూచించారు. మండలంలోని గోపగుడపల్లి పంచాయతీ గ్రామ సచివాలయంలో శనివారం వాలంటరీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ అవుట్ సున్నా వయసు నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు మండల వ్యాప్తంగా 1160 మంది ఉన్నారని అన్నారు. వాలంటీర్లకు కేటాయించిన గ్రామాల పరిధిలోని కుటుంబాల వద్దకు వాలంటరీ వెళ్లి డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని వయసును బట్టి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం ప్రత్యేక అధికారి సుస్మిత. ఎంపీడీవో హైదర్ వల్లి. ఎంఈఓ రామకృష్ణుడు. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు బాందవుడు వై యస్ ఆర్ :వైస్ ఎంపిపి

విశాలాంధ్ర-గాలివీడు:రైతు బాందవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజ శేఖర్ రెడ్డి అని వైస్ యం పి పి .మిట్టపల్లి యధు భూషణ్ రెడ్డి పేర్కన్నారు. శనివారం మండల కేంద్రంలో వై యస్ ఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూమాలలు వేసి, కేక్ కట్ చేసి పలువురు కి పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. రెడ్డి సంఘం అధ్యక్షులు శివారెడ్డి ఆధ్వర్యంలో యువత గేటు నుండి వెలిగళ్ళు ప్రాజక్టు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ భూషణ్ రెడ్డి,జే. ఏ. సి.కన్వీనర్ ఖాదర్ మొహియుద్దీన్, సర్పంచ్ కేశవ రెడ్డి,యం పి టి సి శ్రీనివాసులు,మాజీ ఎంపిటిసి చిన్న రెడ్డి, వైకాపా నాయకులు వేణు గోపాల్,సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, గంగాధర్ నాయుడు, యువ నాయకులు నిజాముద్దీన్,పరశురామ్,వినోద్, పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

విశాలాంధ్ర -రాజంపేట:పేదల కోసం దివంగత మహా నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు అన్నారు. శనివారం దివంగతి నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా రాజంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఉండే వైఎస్ఆర్ విగ్రహానికి, పాత బస్టాండ్ కూడలిలో ఉండే వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కలలు కన్న సంక్షేమ రాజ్యాన్ని జగన్ స్థాపిస్తున్నారన్నారు. పేదవాడు గొప్పవాడు కావాలని, రైతే రాజు కావాలి అని కలలు కన్న వారికి, వారి కలలు నెరవేర్చిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకుంటూ, రైతులు, రైతు కూలీలు పేదలు సామాన్యులు నిరంతరం ఆయన్ని జ్ఞాపకం చేసుకుంటారని అన్నారు. అనంతరం పేదలకు అల్పాహార విందును ఏర్పాటు చేసి వారికి వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు మండల అధ్యక్షులు జడ్పిటిసిలు వైఎస్ఆర్సిపి కన్వీనర్లు, రాజంపేట వార్డు కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయిన రాజన్న పాలన :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చరిత్ర శాశ్వతంగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం టోల్గేట్ వద్ద వైయస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి ఆశయ సాధనకు తనయుడు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కోసం పరితపించిన గొప్ప వ్యక్తి వైయస్సార్ అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారన్నారు. రాజకీయ ప్రస్థానంలో చెరగని ముద్ర వేసి మరువలేని జ్ఞాపకంగా జగత్తులో నిలిచిపోయిందన్నారు. 1978 నుండి 2004 వరకు 25 సంవత్సరాలు పాటు ప్రజల పక్షాన నిలబడి మరవలేని ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఏనాడూ ఓటమి ఎరుగని నేతగా వైయస్సార్ నిలిచిపోయారన్నారు. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారన్నారు. ఎందరో మహానుభావులు రాయలసీమ ఉద్యమాన్ని నడిపారు, కానీ దాన్ని ప్రజా ఉద్యమంగా మలచడంలో రాజన్న విజయం సాధించారన్నారు. జలయజ్ఞ ప్రదాత అని కొనియాడారు.పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, సిడి నాగేంద్ర యాదవ్, బుడిగి శివయ్య, తోట శివసాయి, పాలెంకోట రత్నమ్మ, వైఎస్ అన్వర్ భాష, ముద్దలూరు సుబ్బరామ రాజు, కొండూరు సుదర్శన్ రాజు, కంపరాజు నాగేంద్ర రాజు, కొరెడ్డి సిద్దయ్య, మలిశెట్టి వెంకటరమణ, ఆర్వి రమణ, దాడిశెట్టి సిద్ధూ, తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, బండారు మల్లికార్జున, పందేటి జనార్దన్ రాజు, రౌఫ్, ఆంజనేయులు, రాజాగని, శెట్టిగుంట షఫీ, కంచర్ల రమణారెడ్డి, భూంపల్లి నాగరాజు, రాజారెడ్డి, శివారెడ్డి, నాయని హరికృష్ణ రెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, కోటగుండ్ల గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, తిరుపతి శేఖర్, మల్లు కృష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య, సింగమాల వినోద్ కన్నా, డివి రమణ, గణేష్, ఎర్ర తోట మహేష్ బాబు, శారద తదితరులు వైయస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: శ్రీకాంత్ రెడ్డి

- గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎంఎల్ఏ గడికోటశ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కట్టుగుత్తపల్లె, అసింజ వాండ్లపల్లె, ఆవులవాండ్ల పల్లె,దాసరి కాలనీ లలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, నాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటా పర్యటించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్న విషయాలను ప్రజలతో నేరుగా చర్చించారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రధానమైన అంశాలలో వైయస్సార్ ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి ,వైయస్సార్ చేయూత, పెన్షన్ పెంపు ,ఫీజు రియంబర్స్మెంట్ , యువతకు ఉపాధి, వైయస్సార్ ఆసరా, మైనారిటీ, బీసీ సంక్షేమం నాయి బ్రాహ్మణులు, టైలర్లు రజకులకు ఆర్థిక సహాయం, చేయూత, చేనేత కార్మికులకు సంక్షేమం వంటి కార్యక్రమాలు అందుతున్నాయానంటూ ఇంటింటా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు చేరలేదని తమ దృష్టికి వస్తే వెంటనే స్థానిక అధికారులతో చర్చించి వెంటనే వచ్చే విధంగా ఏర్పాటు చేశారు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టాడని శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో చాలా ముందు ఉన్నామన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పాలన సాగిస్తున్నారని చెప్పారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను తొంభై తొమ్మిది శాతానికిపైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేశ్వరి బాయ్ ,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి ,ఆవుల మల్లికార్జున రెడ్డి ,వద్దే వెంకట రమణారెడ్డి, ఎంపీటీసీలు భద్రయ్య, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ఆర్

విశాలాంధ్ర- రామాపురం : అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రదాత ప్రియతమ నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహ వద్ద శనివారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 74వ జయంతి వేడుకల సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన వేషాలు ఉద్దేశించి మాట్లాడుతూ రైతు గుండెల్లో నాడు రాజన్న నేడు జగనన్న లకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నపు విశ్వనాథరెడ్డి జడ్పిటిసి మసన వెంకటరమణ, వైసిపి స్టేట్ వింగ్ జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, సర్పంచులు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి, పల్లవుల వెంకట్రెడ్డి, మునీర్ బాషా, రామానుజులు, రఘు, ముంగర సుబ్బయ్య, వెంకట్రామిరెడ్డి, శివయ్య, రేఖం నారాయణ అయూబ్ ఖాన్, చెన్నారెడ్డి, శ్రీధర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆదిరెడ్డి, శివ శంకర్, ఓబులేష్, సత్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి జగనన్న సురక్ష పథకం జరుగుతున్న సర్వేని స్పెషల్ ఆఫీసర్ గుణశేఖర్ పిళ్లై శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని రాయవరంలోని పలు ప్రాంతాలలో జగనన్న సురక్ష పర్యవేక్షణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తారని అవసరమైన ప్రజలు వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నాడు నేడు కింద పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయని పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షరీఫ్, ఎంఈఓ రవీంద్రనాయక్, డిటి సురేంద్రారెడ్డి, వీఆర్వో పవన్ కళ్యాణ్ నాయక్, సెక్రెటరీ రామ్మోహన్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వర నాయ క్, సర్వేయర్ ఫరీదా, మహిళా పోలీస్ మరియమ్మ పాల్గొన్నారు.

వైయస్సార్ జయంతి సందర్భంగా టిఫిన్ వడ్డించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి సందర్భంగా శనివారం టోల్గేట్ గాంధీ విగ్రహం ఎదుట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు వరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన టిఫిన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలకు టిఫిన్ వడ్డించారు. టిఫిన్ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి, జిల్లా కోఆప్షన్ నెంబర్ వైఎస్ అన్వర్ భాష, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ఆదాం సాహెబ్, వైసిపి నాయకులు కార్యకర్తలు మారెళ్ళ చందు, భూంపల్లి నాగరాజు, కంచర్ల రమణారెడ్డి, నందా బాలసుబ్రమణ్యం, పెనుగొండ సుబ్బరాయుడు తదితరులు పాల్గొని తమ విలువైన సేవలను అందించారు.

ఘనంగా దర్గా స్వామీజీ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర -రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ శ్రీ దర్బార్ సాయి నగర్లో శనివారం శ్రీ సద్గురు దర్గ స్వామీజీ 93వ జయంతి ఉత్సవాలు సద్గురు దర్గా మాతాజీ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి పూజలు అభిషేకాలు భక్తులు నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

భవిష్యత్తుకు భరోసా బస్సు యాత్రలో టిడిపి నేత చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర - రాజంపేట: తెలుగుదేశం పార్టీ "భవిష్యత్తుకు భరోసా" అనే పేరుతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన బస్సు యాత్ర పుంగనూరులో శనివారం ప్రారంభమయ్యాయింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి(చల్లా బాబు) ,పుంగనూరు నియోజకవర్గ అబ్జర్వర్ భాస్కర్ గారితో కలిసి తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్ రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం భవిష్యత్తు కు భరోసా పేరుతో తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బస్సు యాత్రకు శ్రీకారం చుట్టడం ఎంతో గొప్ప విషయమన్నారు.ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టనున్న పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు ఈబస్సు యాత్ర ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు భరోసా కల్పిస్తూ రాష్ట్ర భవిష్యత్తును గాడిలో పెట్టాలని రైతులకు, యువతకు,ప్రతి ఒక్కరికి భరోసా కల్పిస్తూ బస్సు యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ బస్సు యాత్ర పుంగనూరు నుండి ప్రారంభమై అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా సాగుతుందన్నారు. ఈబస్సు యాత్రలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు,నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని జగన్ రాజు పిలుపునిచ్చారు.

అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు: ఏపీడి

విశాలాంధ్ర-గాలివీడు: ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది అవినీతికి పాల్పడినట్లు తేలితే చర్యలు తప్పవని ఏపీడీ రెడ్డయ్య నాయుడు పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన పీడీ ఆదేశాలతో మండలంలోని గోరాన్ చెరువు, అరవీడు, గాలివీడు, పేరంపల్లి, గుండ్లచెరువు,నులివీడు గ్రామాల్లోని ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఉపాధి సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలను విచారించినట్లు తెలిపారు.విచారణ అనంతరం పూర్తిస్థాయి నివేదికలు జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.

గాలేరు నగిరి సుజల స్రవంతి జలాలను కాలేటి వాగుకు అనుసంధానం చేయాలి



విశాలాంధ్ర-రామాపురం.: నియోజకవర్గంనికి గాలేరు. నగిరి సుజల స్రవంతి జలాలను కావేటి వాగుకు అనుసంధానం చేయాలని మాజీ ఎంపీపీ అఖిలపక్ష కన్వీనర్ నక్క నారాయణ అన్నారు. స్థానిక రామాపురంలో శనివారం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం సమస్య అభివృద్ధి గురించి కరువు తీవ్రత గురించి వలసలు నివారించాలని అన్నారు. రాయచోటి పరిధిలోని స్టోన్ క్రషర్స్ ద్వారా వచ్చే ఆదాయాలను ఆయా గ్రామాల పంచాయతీలకు సమగ్ర అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. కంకర గనులు విధ్వంసాన్ని అరికట్టి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. నియోజకవర్గంలో కరువుతో ప్రజలు అల్లాడుతున్న ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలన్నారు. నియోజవర్గ అభివృద్ధి స్థాపనకు పరిశ్రమల స్థాపన కు ఒక నిపుణుల కమిటీని నియమించి అభివృద్ధికి నివేదిక ఆధారంగా పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ. పేదరిక నిర్మించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికను ఏర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధ చేపట్టి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి రాయచోటిఅభివృద్ధి చేపట్టాలన్నారు. రాయచోటి పట్టణాల్లో అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ప్రజలకు సమృద్ధిగా నీటి వసతిని కల్పించాలని అన్నారు.

ఘనంగా వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా వీరబల్లె మండల కేంద్రంలో రాజంపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు గాలివీటి విజయసాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) ఆధ్వర్యంలో వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా విజయసాగర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్కు రైతులంటే ఎనలేని ప్రేమని అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును రైతు దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్ జయంతి

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలో వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దమండ్యంలో మరియు కలిచర్లలో వెలిగల్లులో వైఎస్ఆర్.చిత్రపటానికి పూల మాలలు వేసి కేకులు కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కలిచర్ల లో మధుకర్ అచారి అధ్వర్యంలో భారీగా ప్రజలకు అన్నదానం చేశారు. అలాగే వెలిగాల్లులో ఘనంగా విష్ణ వర్ధన్ రెడ్డి వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుకర్ ఆచారి అజంతుల్ల మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి వైఎస్సార్ నాయకులు నిరంజన్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె స్వర్గీయ దిగవంత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు రామస్వామి రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు రాష్ట్రాలు కలిసి ఉండేటప్పుడు రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా అనేక సంక్షేమ పథకాలు పెట్టిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ మండల కన్వీన ర్ రెహమాన్ ఖాన్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, నాగేంద్ర, సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, బీసీ రాష్ట్ర డైరెక్టర్ రామ్మోహన్ రాజు, యర్రపురెడ్డి ఆనంద్ రెడ్డి, రహింభాష, ఎంపీటీసీ నసిమబాను, వెంకట్రామి రెడ్డి, మొహన్ రెడ్డి, బాబ్జాన్, మహమ్మద్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రిటైర్డ్ సబ్ రిజిస్టర్ మస్తాన్ సాహెబ్ మృతి

విశాలాంధ్ర-గుర్రంకొండ : మాజీ సబ్ రిజిస్టర్ షేక్ మస్తాన్ సాహెబ్ గుర్రంకొండ లో శనివారం తోది శ్వాస విడిచారు. ఈయన గతంలో వాల్మీకిపురం తంబళ్ళపల్లి, పలమనేరు, మదనపల్లి, తిరుపతి, చిత్తూర్ తదితర ప్రాంతాలలో విధులు నిర్వహించారు. షేక్ మస్తాన్ సాహెబ్ ఆయన మృతి చెందాలని తెలుసుకొని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అంతిమ వీడ్కోలు పలికారు.

పేద ప్రజల గుండెచప్పుడు వైయస్సార్

విశాలాంధ్ర-రామసముద్రం: పేద ప్రజల గుండెచప్పుడు స్వర్గీయ డాక్టర్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల వైస్ ఎంపీపీ వెంకట రమణారెడ్డి కన్వీనర్ భాస్కర్ గౌడ్ లు తెలిపారు శనివారం రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణారెడ్డి డాక్టర్ ప్రకాష్ కొలహరనాథ్ ప్రభాకర్ కృష్ణప్ప నారాయణస్వామి శివ రెడ్డమ్మ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ కుంభకోణాలకు బ్రేకులు వేయాలి:సిపిఐ

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు పట్టణం పరిసర ప్రాంతాల్లో కొంతమంది భూ ఆక్రమణ దారులు ప్రభుత్వం భూములను, జగనన్న కాలనీ లే అవుట్లలో ఖాళీ స్థలం కనపడితే చాలు ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి ఆక్రమణలకు రెవెన్యూ అధికారులు బ్రేకులు వేసి, ఆక్రమణదారులకు సంకెళ్లు వేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పీలేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల అవసరాలకు కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ మిగులు భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఆక్రమణదారులు గుట్టలను,జగనన్న లే అవుట్లలో ఖాళీ స్థలాలను, టమోటా మార్కెట్ యార్డు భూములను, ఆయిల్ సీడ్స్ భూములను వదలడం లేదన్నారు.రెవెన్యూ అధికారులు అన్నీ తెలిసి కూడా చూసి చూడనట్టుగా ఉంటున్నారని, జాయింట్ కలెక్టర్ పరిశీలన చేసి అక్రమం అని తేల్చిన కూడా చర్యలు తీసుకోవడంలో స్థానిక రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టలేదన్నారు.త్వరలో సీపీఐ ఆధ్వర్యంలో పీలేరు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న భూ ఆక్రమణలపై రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఆందోళనలు చేపడతామన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బి.కొత్తకోట: ఇందిరమ్మ కాలనీ సచివాలయం దగ్గర శనివారం శెట్టిపల్లికి చెందిన పాలు శ్రీనివాసులురెడ్డి లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ప్రజలకుఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు ఆరాధ దైవమైన దివంగత రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ ఇప్పటికీ గుర్తు పెట్టుకున్నారన్నారు ఆయన ప్రవేశపెట్టిన పథకాలు భారతదేశంలో ఇతర రాష్ట్రాల్లో కూడా ఆ పథకాలు అమలు చేస్తు న్నారని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో రాయలసీమ రమేష్ రెడ్డి. భాస్కర్ .శివ హసీనా భయమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు బ్లాక్ బోర్డులు పంపిణీ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్వర్యంలో సభ్యులు మిక్కిలినేని ప్రసాద్ ధతృత్వంతో అయన తండ్రి వెంకటప్ప నాయుడు వర్ధంతి పురస్కరించుకొని శనివారం లక్కిరెడ్డి పల్లె లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు బ్లాక్ బోర్డు లు అందజేశారు. ఈ మేరకు పట్టణంలోని హరి పాపులర్ షూ కంపెనీ నందు ప్రధానోపాధ్యాయులు కు బోర్డులను అందజేసినట్లు అధ్యక్షులు నిర్మల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,కోశాధికారి హరీష్ చంద్ర, నారాయణ రెడ్డి,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని అడగడం పాపమా?

విశాలాంధ్ర-రామసముద్రం: మండలం కాప్పల్లె పంచాయితీ, బ్రాహ్మణ వారి పల్లె గ్రామస్తులు రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని అడిగినందుకు ఎమ్మెల్యే నవాజ్ భాష అనుచరులు గ్రామస్తులపై దాడి చేయడం సమంజసం కాదని రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలో ఆర్ జె వెంకటేష్ పర్యటించారు.బాధితులతో మాట్లాడుతూ తమ ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించాలని చాలా రోజులుగా కోరుతున్న పట్టించుకోకపోవడం పట్ల ఎమ్మెల్యేను ప్రశ్నించినప్పుడు అసహనముతో ఎమ్మెల్యే తన అనుచరులతో గ్రామస్తులు పై దాడి చేయడం హేయమైన చర్యని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దారి ఏర్పాటు చేసుకోవడానికి జెసిబి ఖర్చులు గాను 5000 రూపాయలు వితరణగా బాధితుడు సుధాకర్ వద్ద అందజేశారు .తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామానికి పక్కా రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ బాధలను తెలుగుదేశం నాయకులకు విన్నవించారు. ప్రజా ప్రతినిధులు ఓపికగా ప్రశ్నించిన వారికి సమాధానాలు చెప్పాలి గాని తిరగబడటం ప్రజాస్వామ్య పద్ధతి కాదని సూచించారు. గతంలో ఎమ్మెల్యే నవాజ్ భాషా గడపగడపకు ప్రోగ్రాంలో తిరిగేటప్పుడు సమస్యలు పరిష్కరించకపోగా అనేక సమస్యలు సృష్టించుకున్నారని తెలిపారు. ముఖ్యంగా గడపగడపకు ప్రోగ్రాంలో పోయినప్పుడు వీడియోలు తీయకుండా సెల్ ఫోన్లు లాగేసుకుంటున్నారని ,చివరకు పత్రికా విలేకరులను కూడా అనుమతించకుండా కేవలం తన సొంత మీడియా మాత్రమే వెంట తీసుకెళుతున్నాడని విమర్శించారు.ప్రశ్నించే ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అమ్మ చెరువు మిట్టలో సిపిఐకి చెందిన మహిళ ఇంటి జాగా విషయమై ప్రశ్నిస్తే ఆమె మీద ఎదురుదాడికి ప్రయత్నించారన్నారు .నాలుగో వార్డ్ లో శ్యామల అనే మహిళ ఇంటి బిల్లు ఇవ్వలేదని ప్రశ్నిస్తే ఆమె పట్టా లాక్కొని పోయారని గుర్తు చేశారు.చేనేత కార్మికులు రోడ్డు వేయలేదని ప్రశ్నిస్తే ఏకంగా పోలీసులు చేత కేసు పెట్టి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రశ్నించిన వారిని కూర్చోబెట్టారని మండిపడ్డారు. చీకులబైలు పంచాయతీలో సర్పంచ్ ప్రభాకర్ పేరు లేకుండా సచివాలయం ప్రారంభోత్సవం చేశారని, నిన్న దుబ్బిగానిపల్లి పంచాయతీలో సొంత పార్టీ సర్పంచ్ బుద్దయ్య కూడా తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.ఆరో వార్డు ప్రసాద్ బాబు తనకు ప్రోటోకాల్ ఇవ్వలేదని, అలాగే కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తనకు ప్రోటోకాల్ పాటించడం లేదని సమావేశం మధ్యలోనే వెను తిరగడం జరిగింది అన్నారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధుల తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చారని ,గతంలో మునిసిపాలిటీ ఎజెండా ఖరారు అయిన తర్వాత వాయిదా పడిన విషయం అందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఈ విధంగా శాసనసభ్యులు ఏకపక్షంగా వ్యవహరించి ప్రజాస్వామ్య నియంతలాగా వ్యవహరిస్తున్నాడని తన పద్ధతులు మార్చుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో విజయమ్మ, శ్రీనివాసులు, సాగర్ ,సుధాకర్, పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు స్ఫూర్తి ప్రదాత వైఎస్ఆర్

- రాయచోటిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, సివిల్ సప్లై డైరెక్టర్ పోలు వెంకటసుబ్బారెడ్డి, మదనపల్లి నియోజకవర్గ పరిశీలికుడు హబీబ్ ఖాన్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, జడ్పిటిసి వెంకటేశ్వర్లు రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైసీపీ కార్యాలయంలో, బస్టాండ్ కూడలి వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు పెన్షన్లు, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, జలయజ్ఞం, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు సృష్టించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో ఉంటారన్నారు. తను కన్న కల తన బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తండ్రి తెచ్చిన సంక్షేమ పథకాలు తోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు తెచ్చి తండ్రికి తగ్గ తనయుడు అన్నారు. వైయస్సార్ గారి అడుగుజాడల్లో భాగం గా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గౌరవ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు రాయచోటి పట్టణం నందు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యం ప్రతి పేదవారికి అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో విద్యపరంగా స్కూల్లో, కాలేజీలు నాడు నేడే క్రింద రూపురేకులు మార్చి అభివృద్ధి చెంది మంచి విద్య అందిస్తున్నారు. అలాగే వైద్య పరంగా చూసుకుంటే ప్రతి పేదవాడికి వైద్యం అందించాలని ఉద్దేశంతో నాలుగు ప్రైమరీ హెల్త్ సెంటర్లు తోపాటు పెద్ద పెద్ద పట్టణాల్లో ఇచ్చే కార్పొరేట్ స్థాయి వైద్యం ఇక్కడే అందించాలని వంద పడకల ఆసుపత్రి దృఢ సంకల్పంతో నిర్మిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంల, కౌన్సిలర్లు గౌస్ ఖాన్, కొలిమి చాన్, ఆసిఫ్ అలీ ఖాన్, అల్తాఫ్, రవ్వక్ హుస్సేన్ , ఈశ్వర్ ప్రసాద్, వక్ బోర్డ్ డైరెక్టర్ నిసర్ అహ్మద్, బీసీ నాయకులు పల్లపు రమేష్. వైఎస్ఆర్సిపి నాయకులు సుగవాసి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లో రూ.50 లకే కిలో టమోటా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మార్కెట్లో కిలో టమాట రూ.100 నుండి రూ.130 లు వరకు పలుకుతుండడంతో సామాన్యులు కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి.దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు,వ్యవసాయ సలహా మండలి సభ్యులు దీన్నిపాడు రవిరాజు,ఏడిఏ త్యాగరాజుల ఆధ్వర్యంలో శనివారం రాయచోటి పట్టణంలోని రైతు బజార్లో పట్టణ ప్రజలకు కిలో రూ.50 రూపాయలు చొప్పున టమోటాలు సబ్సిడీ కింద పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంత పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని వైసిపి ప్రభుత్వం రైతుల దగ్గర నుండి రూ.130 లకు టమోటాలు కొనుగోలు చేసి రాయితీతో కిలో రూ.50 లకే అందించడం జరుగుతోందన్నారు. వైయస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా వైయస్సార్ రైతు బజార్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సారధ్యంలో ఇతర జిల్లాల రైతుల దగ్గర నుండి రూ.130 లకు టమోటాలు కొనుగోలు చేసి ప్రభుత్వం రాయితీపై రూ.50 లకే కిలో టమోటాలను రాయచోటి పట్టణ ప్రజలతో పాటు చుట్టు పక్కల మండలాల వారికి అందించడం శుభ పరిణామం అన్నారు.

వైసీపీ తీరును ఎక్కడికక్కడ ఎండ గేట్టేందుకే చైతన్య రథయాత్ర

- భవిషత్తు గ్యారంటీ బస్సుయాత్రకు తరలిరండి
- పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్

విశాలాంధ్ర-పీలేరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 10న సోమవారం వాల్మీకిపురం,గుఱ్ఱం కొండ మండలాల్లో జరిగే భవిష్యత్తు గ్యారంటీ బస్సుయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వ పాలనపై ఎక్కడికక్కడ ఎండగట్టేందుకే టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకో వెళ్ళదానికి చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు నాయకులు, నల్లారి అభిమానులు, అనుబంధసంఘాలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పోరాటాలతో

ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో ఇంటింటి చెత్త సేకరణ ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టతో రాష్ట్రంలో ఉన్న ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుటకు మున్సిపాలిటీ పంచాయతీలలో నగర పంచాయతీలలో ఇంటింటి చెత్త సేకరణ ఆటోలను తెప్పించడం జరిగింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పెత్తనదారి వ్యవస్థను లేకున్నా చేస్తానన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ స్వచ్ఛ సంకల్పం క్లాప్ ఆటో డ్రైవర్ల విషయంలో దళారీ వ్యవస్థను పూర్తిగా ఈ రాష్ట్రానికి తీసుకొని రావడం జరిగింది ఈ యొక్క దళారే వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తే ఆ మున్సిపాలిటీలకు ఆ నగర పంచాయతీలకు క్లాప్ ఆటోలను ఆ డ్రైవర్లను అప్పజెప్పాల్సిందిగా కోరుతున్నాము, ఆంధ్రప్రదేశ్ లో మున్సిపాలిటీ నగర పంచాయతీ పంచాయతీలలో క్లాప్ ఆటోలు తిరుగుతున్నాయి మన రాష్ట్రంలో నాలుగు ఏజెన్సీలకు ఇస్తే ఒక ఏజెన్సీ ఏమో 18,500 ఇస్తా ఉన్నది ఒక ఏజెన్సీ ఏమో 15000 రూపాయలు ఇస్తా ఉన్నాది రెండు ఏజెన్సీ లేమో 11500 ఇస్తా ఉన్నాయి ఒకే రాష్ట్రంలో అన్యాయమని రాష్ట్రంలో ఉన్న క్లబ్ డ్రైవర్లకు అందరికీ 18500 ఇవ్వాలి అని డిమాండ్ చేస్తా ఉన్నాం . క్లాప్ ఆటోను తీసుకొచ్చిందో ఆ క్లాప్ ఆటో డ్రైవర్ని అప్కాస్ కిందకు చేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్వచ్ఛ సంకల్పం క్లాప్ ఆటో డ్రైవర్లకి కనీస వేతనం 18500 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బబ్లు, లింగమూర్తి, ఆసిఫ్,రెడ్డి ప్రసాద్,లోహిత్, సాయి, సాధిక్ క్లాప్ డ్రైవర్లు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక కలికిరి మండలం లో రోజు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 74 వ జయంతి సందర్భంగా నూతన కార్యక్రమం శ్రీకారం చుట్టారు.కలికిరి మండలం పత్తేగడ గ్రామానికి సంబంధించిన ఒక భవన కార్మికుడు పది రోజుల కిందట ప్రమాదవశాస్తూ మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి ధైర్యం నింపడానికి తన వంతు సహాయంగా కలికిరి వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ బోగేష్ పదివేల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఇదే సందర్భంగా ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డును పొందినట్లయితే..... ఎటువంటి ప్రమాదం జరిగిన పదివేల ఆర్థిక సాయం తప్పక చేస్తారని వారికి అండగా నిలబడతామని గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, స్థానిక వార్డ్ నెంబర్లు వి ఖాదర్ బాషా , విశ్వనాథ, ప్రవీణ్, అజయ్,మరియు కార్యకర్తలు ముబారక్, శామీర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలన ఉంటేనే సంక్షేమ పథకాలు

- కార్పొరేషన్ల డైరెక్టర్లు కలీమ్, నరసింహులు

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలన ఉంటేనే సంక్షేమ పథకాలు అమలులో ఉంటాయని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు అన్నారు. శుక్రవారం గండబోయినపల్లెలో తహసిల్దారు ఫిరోజ్ ఖాన్ సారధ్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గుర్రప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల డైరెక్టర్లు కలీమ్, నరసింహులు మాట్లాడుతూ పేదల ముఖాల్లో సంతోషం, చిరునవ్వును చూడాలన్న సత్సంకల్పంతో సీఎం జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని, కుల, మతాలు, పార్టీలకతీతంగా, పేదరికమే ప్రామాణికంగా లంచాలకు అవకాశం ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు ఆర్థిక సహాయాన్ని జమ చేయడం గమనార్హం అన్నారు. ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి గండబోయినపల్లె గ్రామ ప్రజలకు కొండంత అండగా నిలిచి అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని, ఎప్పుడూ నియోజకవర్గంలో అందుబాటులో ఉండే నాయకులనే ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవాలన్నారు. హైదరాబాద్, ఢిల్లీలో ఉంటూ ఎన్నికల సమయంలో సందర్శకులుగా వచ్చే నాయకులను ఎన్నుకుంటే అభివృద్ధి కుంటుబడడమే కాకుండా , ప్రజలు దైనందిన అవసరాలకు తీవ్ర కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుం దన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కిరణ్ కుమార్, డాక్టర్ వెంకటరమణ, ఏవో హేమలత , పంచాయతీ కార్యదర్శి పాండు రంగం, నాయకులు సంజీవరెడ్డి, ఉత్తన్న ,సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకన్న ఆదేశాల మేరకు శనివారం రాజంపేట డిఎస్పి చైతన్యకు జనసైనికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీర మహిళలు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం లో స్థానిక జనసేన పార్టీ ఇన్చార్జ్ మలి శెట్టి వెంకటరమణ సహకారంతో మహిళలతో కలిసి పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియాని వేదికగా చేసుకొని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తే అందుకు బదులుగా సరైన సమాధానం చెప్పలేక పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన భార్యను కూడా విమర్శించడం దారుణమన్నారు. ఏదైనా విమర్శించవాలనుకుంటే రాజకీయపరంగా చేయాలి కానీ ఫ్యామిలీని, వారి కుటుంబ సభ్యులను విమర్శించడం చేతగానితనమన్నారు. ఆడవాళ్లు అనేది పవన్ కళ్యాణ్ కే కాదని జగన్ మోహన్ రెడ్డి ఇంట్లో కూడా మహిళలు ఉండారని మా నాయకుడు ఏనాడు కూడా ఆడవాళ్ళను విమర్శించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ కుప్పల జ్యోతి, శీలంశెట్టి విజయలక్ష్మి, జడ శిరీష వీర మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఏసీసి రైతులను మరచిన సీఎం

టీడీపీ ఇంచార్జి భూపేష్

విశాలాంధ్ర - మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏసీసి భూ భాదిత రైతులను మరచిపోయారని జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ ఆరోపించారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో గ్రామంలో గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపేష్ మొదటగా సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ నాటి ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి ఎసిసి భూ భాదిత రైతులకు అధికారంలోకి రాగానే రైతులకు అదనపు నష్టపరిహారం అందించి ఎసిసి సిమెంట్ పరిశ్రమను నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే పరిశ్రమ ఊసే ఎత్తలేదని సీఎం వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అపద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్ది దింపడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో, విద్యుత్ చార్జీలు బస్సు చార్జీలు,ఇంటి పన్నుభారీగా పెంచడంతో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని హెచ్చరించారు.రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఎన్నికల హామీల భాగంగా సిమెంట్ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి ఎన్నికల అనంతరం సిమెంట్ ఫ్యాక్టరీని విస్మరించారన్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, నిరుద్యోగ భృతిని 3000 రూపాయలు ఇస్తామని,మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు. కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చి, పేదలను సంపన్నులను చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు.రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భూపేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని రాష్ట్ర నేతలు రమణ రెడ్డి, సూర్యాపేద్దిరాజు, కొండయ్య యాదవ్ నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలములు రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, రాయల్ కిరణ్, నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సూర్య పెద్దిరాజు, మైలవరం క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, వద్దిరాల మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్,బాల వెంకట గోవింద్ యాదవ్, పాపిరెడ్డి, నీలకంఠారెడ్డి, బాలరాజు, హరి, సుధాకర్, రవి, ఓబులేసు, గోపాల్, ఏసుదాసు, సుధాకర్, గురువయ్య, అంకాల్, సురేష్, చిన్న పెద్దిరాజు, శివ, రాజారెడ్డి, భద్ర, లచ్చన్న, చిన్న సుబ్బరాయుడు జంగం బ్రదర్స్, సుధీర్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి టీటీడీ కల్యాణ మండపంలో నేడు ఆదివారం శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ కడప వారిచే నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సంబేపల్లిలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. బిపి, షుగర్, ఈ సి జి ,2డి ఈ సి హెచ్ ఓ, పరీక్షలతోపాటు మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. గుండె వైద్య నిపుణులు మోహన్ రావు, నవీద అహ్మద్, ఎముకల డాక్టర్ మొహమ్మద్ భాష ,అనిల్ కుమార్ రెడ్డి ,కిడ్నీ వ్యాధి నిపుణులు దినేష్ కుమార్ రెడ్డి ,గైనకాలజిస్ట్ షామిలి రెడ్డిలచే వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు .నియోజకవర్గ వ్యాప్తంగా పలు వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు . రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రమేష్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి, మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి, టిడిపి నాయకులు సుబ్బరాజు యాదవ్ ,గోపీనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ,వేణుగోపాల్ నాయుడు, రమేష్ రెడ్డి, టీచర్ వెంకటరమణ, సుబ్బారెడ్డి, కళ్యాణ మండపం రమణ ,బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణం లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ జనరల్ బాడీ సమావేశం సరోజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పి.లీలావతి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు, సచివాలయ హెల్త్ సెక్రటరీలకు గ్రేడ్ 3నుంచి 2గా మారుస్తూ జీఓ విడుదల చేయాలని, గ్రేడ్-2కి వచ్చే అలవెన్స్‌లు అన్ని మాకు వర్తింపచేయాలని, బయోమెట్రిక్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఆన్‌లైన్ యాప్స్ తగ్గించి పనిభారం, పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్‌చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నెలలో నాలుగు రోజులు వేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్‌సీడీసీడీ సర్వేలో సాంకేతిక లోపాలు ఉన్న దాని సవరించమని పై అధికారులకు ఎన్నో సార్లు తెలియజేశామని, ఈ మధ్య కాలంలోనే యాప్‌లో సాంకేతిక లోపాలు సవరించి తాము అడిగిన 6నెలల తర్వాత ఇచ్చారని అన్నారు. సచివాలయం హెల్త్ సెక్రటరీలు అన్ని రకాల సర్వేలు ఆప్స్ సర్వీసెస్ అన్ని చేస్తున్నప్పటికి మెడికల్ ఆఫీసర్లు వర్క్ పరంగానే కాకుండా కొన్ని చోట్ల పర్సనల్గా కూడ టార్గెట్ చేసి మరి టార్చర్ చేస్తున్నారని, మెడికల్ ఆఫీసర్లు వాళ్ల పద్ధతి మార్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీస్ సుభాషిని, మేరి, సుజాత, లిల్లి, ప్రభావతి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న బ్రాండ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ బి. జ్యోతి గైనకాలజిస్ట్ ద్వారా గిరి నగర్ నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి 130 మంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ ఈ వైద్య శిబిరం నిర్వాహకులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి చిత్తగిరి ప్రనీత్ రెడ్డి మాట్లాడుతూ బ్రయాన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి స్పెషలిస్ట్ వైద్యవిభాగాలను స్పెషలిస్ట్ డాక్టర్లచే నిర్వహిస్తూ వైద్య సేవలు అందజేస్తున్నామని, గ్రామ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ఇదే క్రమంలో ఈరోజు గిరి నగర్ నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి డాక్టర్ జ్యోతి ద్వారా వైద్య సేవలు అందజేశామని తెలియజేశారు. ఇంకా రాబోయే రోజులలో ఉధృతంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తమ తమ గ్రామాలలో ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ కల్వకురి రమణ, తిరివీధి జయరాములు, చెన్న కిష్టయ్య, భాష, యశ్వంతు, కాజా, అస్లాం , ప్రభావతి, భాను, రియాజ్ గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.